క్లుప్తంగా

రేపు సర్వసభ్య సమావేశం

స్టేషన్ మహబూబ్‌నగర్: ది పాలమూరు కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 19న ఉదయం 11గంటలకు జిల్లా కేంద్రం సుభాష్‌నగర్‌లోని వాసవీ విద్యార్థి వసతిగృహంలో నిర్వహిస్తున్నట్లు బ్యాంక్ సీఈఓ దోమ దశరథ్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంక్ చైర్మన్ జి.కృష్ణయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని, వాటాదారులు హాజరుకావాలని ఆయన కోరారు.

మాజీ సైనికుల సమావేశం..

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక పద్మావతికాలనీలోని గాయత్రి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 19న ఉమ్మడి జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12 వరకు జరిగే ఈ సమావేశానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని మాజీ సైనికులందరూ హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సేవాలాల్ జయంతి



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: మండలంలోని పాలమూరు యూనివర్సిటీలో శుక్రవారం సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ రవినాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సేవాలాల్ చేసిన బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో పీయూ వీసీ లక్ష్మీకాంత్ రాథోడ్, వీసీ ఓఎస్డీ మధుసూదన్‌రెడ్డి, రిజిస్ట్రార్ గిరిజ, కంట్రోలర్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి కల్యాణం



జడ్చర్ల టౌన్: సాయినగర్ సకలదేవతల ఆలయం అష్టమ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం శ్రీదేవి భూదేవి సహిత వెంకటేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. అభిషేకాలు, కుంకుమార్చన, పుష్పార్చన, రుద్రహోమం, పూర్ణాహుతి పూజలు చేశారు.

మొక్కలు సిద్ధం చేయండి

నవాబుపేట: హరితహారం కోసం మొక్కల పెంపకం మరింత ముమ్మరం చేయాలని జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు, ఎంపీపీ అనంతయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని లింగంపల్లి, కిషన్‌గూడ, లోకిరేవు గ్రామాల్లో హరితహారంలో భాగంగా చేపట్టిన నర్సరీలను వారు పరిశీలించారు.

కోయిల్‌కొండ: హరితహారంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీఓ జయరాములు అన్నారు. శుక్రవారం వాటరింగ్ డే సందర్భంగా మండలంలోని కనాయపల్లిలో పంచాయతీ అధికారులతో కలిసి హరితహారంలో నాటిన మొక్కలకు నీటిని పోశారు. అనంతరం అభంగపట్నంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

మహమ్మదాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు బీఎంఆర్ ఫౌండేషన్ నుంచి ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గిరిధర్‌రెడ్డి, చిన్నయ్య, మహేంద్రప్ప పాల్గొన్నారు.

నాణ్యత పాటించాలి

జడ్చర్ల: నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భవన నిర్మాణ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు తెలిపారు. జడ్చర్లలో శుక్రవారం జరిగిన భవన నిర్మాణ మేస్త్రీల సమావేశంలో మాట్లాడారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

మిడ్జిల్: మండలంలోని వేములలో ఆంజనేయ, శివపార్వతుల 27వ వార్షికోత్సవ జాతర వాల్‌పోస్టర్‌ను శుక్రవారం మహబూబ్‌నగర్ ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99516 02829

మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222

నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785

వనపర్తి జిల్లా: 90100 68317

జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603

నారాయణపేట జిల్లా: 90109 62007

Office mail : advtmbnr@gmail.com

శివరాత్రికి ఆలయాలు ముస్తాబు



శ్రీనీలకంఠ మల్లికార్జున స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని పలు శివాలయాలు శివరాత్రి పర్వదిన వేడుకలకు ముస్తాబయ్యాయి. వీరన్నపేటలోని పాతశివాలయం (రామలింగేశ్వరాలయం), దేవునిగుట్టపై వెలసిన సాంబశివాలయం, సింహగిరి ఐశ్వర్యేశ్వరస్వామి ఆలయం, కాటన్‌మిల్లు ఏకామ్రేశ్వరాలయం, స్టేషన్‌గుట్ట మల్లికార్జునస్వామి ఆలయం, పద్మావతి కాలనీ, బీకేరెడ్డి కాలనీ, రాజేంద్రనగర్‌లోని శివాలయాల్లో విశేష కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

వార్షిక బ్రహ్మోత్సవాలు..

స్థానిక హనుమాన్‌నగర్‌లో గల శ్రీనీలకంఠ మల్లికార్జున స్వామి దేవస్థానంలో 33వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయంలో ఉదయం లక్ష్మీగణపతి హోమం, రుద్ర హోమం, మహాపూర్ణాహుతి, సాయంత్రం ఉత్సవ మూర్తులకు అభిషేక పూజలు, అలంకారం, మంగళహారతి, ఎదుర్కోళ్లు తదితర పూజలు నిర్వహించారు. నేడు శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ అధ్యక్షుడు శివశంకర్, ప్రధాన కార్యదర్శి స్వామి, కోశాధికారి సోమయ్య తెలిపారు.

నవాబుపేట: శివరాత్రి ఉత్సవాలకు శివాలయాలు ముస్తాబయ్యాయి. శుక్రవారం మండల కేంద్రంలోని పెద్ద శివాలయం గోపురంపై ఉన్న భారీ శివుడి విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్ది ఉత్సవాలకు సిద్ధం చేశారు. నీలకంఠస్వామి ఆలయం, వీటితో పాటు పురాతన ఆలయాలైన ఇప్పటూర్ శివాంజనేయ ఆలయం, లోకిరేవు వీరభద్రస్వామి ఆలయం, ఆది బసవేశ్వర ఆలయం, కోట చింతల ఆలయాలు శివరాత్రి పూజలకు ముస్తాబు చేశారు.

జడ్చర్ల టౌన్: మహాశివరాత్రి ఉత్సవాల కోసం మండలంలోని శివాలయాలు ముస్తాబయ్యాయి. పట్టణంలో పేరుగాంచిన భాగ్యేశ్వరాలయం, త్రిలింగేశ్వరాలయం, శివగిరిక్షేత్రం, మహబూబ్‌నగర్ దారిలో ఉన్న చలమేశ్వరస్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. మండలంలోని మీనాంబరం పర్వవేదీశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని శుక్రవారం హోమాలు, నూతన నంది మంటపం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



నవాబుపేట శివాలయంపై ఏర్పాటు చేసిన శివుడి విగ్రహం

ఇష్టంగా చదవాలి



జడ్చర్ల టౌన్: ఇష్టపడి ఏ పనిచేసినా విజయం సాధిస్తారని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పదో తరగతి విద్యార్థులనుద్దేశించి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రేమ్‌రంగా గార్డెన్‌లో తపస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విజయీభవ పేరుతో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎంత పేదవారుగా ఉన్నా ఉన్నత స్థితికి ఎదగాలంటే కేవలం చదువు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ మంజులాదేవి, తపస్ జిల్లా అధ్యక్షుడు సునీల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బాబునాయుడు, మండల అధ్యక్షుడు మధుసూదన్‌గౌడ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎల్లమ్మ బోనాలు



హన్వాడ: మండలంలోని గుడ్డిమల్కాపూర్‌లో ఎల్లమ్మ బోనాలను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి స్థానిక మహిళలు బోనాలు, నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను కుంకుమ, పసుపు, పూలు, వేపాకులతో అందంగా అలంకరించి ఆలయానికి ఊరేగింపుగా వచ్చి మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలాగౌడ్, ఇందు, రాజు, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

యువజన విభాగం అధ్యక్షుడిగా ఆనంద్‌నాయక్



స్టేషన్ మహబూబ్‌నగర్: వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కాట్రావత్ ఆనంద్‌నాయక్‌ను నియమాకం చేసినట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు సరోజ్‌రెడ్డి పేర్కొన్నారు.

బీసీసెల్ అధ్యక్షుడిగా ప్రభాకర్..

జడ్చర్ల టౌన్: వైఎస్సార్ టీపీ జిల్లా బీసీసెల్ అధ్యక్షుడిగా జడ్చర్లకు చెందిన కుమ్మరి ప్రభాకర్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు సరోజ్‌రెడ్డి నియామక పత్రాన్ని శుక్రవారం అందజేశారు.

అర్హులందరికీ రుణాలు ఇవ్వాలి

జడ్చర్ల టౌన్: బీసీ కార్పొరేషన్‌లో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ రుణాలు ఇవ్వాలని శుక్రవారం బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందజేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే ఇవ్వాలని, బీసీ ఉపకులాల గణన చేయాలని తెలిపారు. కార్యక్రమంలో బీసీ నాయకులు శ్రీనివాస్, నిరంజన్, గోపాల్, శేఖర్ పాల్గొన్నారు.

కంటి పరీక్షలు

భూత్పూర్: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని మద్దిగట్ల, పెద్దతండాలో 244 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సీహెచ్‌ఓ రామయ్య తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి హిమబిందు, సర్పంచ్ ప్రియాంక, ఉపసర్పంచ్ శేఖర్, పంచాయతీ కార్యదర్శి గోపి, వైద్య సిబ్బంది బసమ్మ, సునీత పాల్గొన్నారు.

రైతులు భూసారాన్ని పెంచుకోవాలి

అడ్డాకుల: రైతులు పంటల సాగుకు ముందు జీలుగ పంటను వేసి దాని ద్వారా ఎరువుల వాడకాన్ని తగ్గించి భూసారాన్ని పెంచుకునేలా చూడాలని జిల్లా వ్యవసాయాధికారి బి.వెంకటేష్ సూచించారు. మూసాపేట మండలం జానంపేట రైతువేదికలో శుక్రవారం ఏర్పాటు చేసిన రైతు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరిపంటలో కాండం తొలుచు పురుగు ద్వారా కలిగే నష్టాలను రైతులకు వివరించారు. నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. అనంతరం స్థానిక శివారులో రైతులు సాగు చేస్తున్న వరి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ రాజేందర్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎఫ్‌టీసీ వ్యవసాయాధికారిణి ప్రత్యూష, ఏఈఓలు నివేదిత, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



జానంపేటలో పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్

ప్రజలే తగిన బుద్ధి చెబుతారు



పాత మొల్గరలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీకి ప్రజలు గుణపాఠం చెప్పక తప్పదని డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పాతమొల్గరలో హాత్‌సే హాత్ జోడో కార్యక్రమానికి మధుసుదన్‌రెడ్డితో పాటు టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండా ప్రశాంత్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మహ్మద్ సాధిక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్లు, రుణమాఫీ చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రజలకు అన్నిరకాల ధరలను పెంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని మండిపడ్డారు.

దేవరకద్ర: అవినీతి పాలనకు అంతం తప్పదని ప్రజలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోయిల్‌సాగర్‌లో హాత్ సే హాత్ జోడో యాత్రలో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజలను కలిసి సమస్యలను తెలుసుకున్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం సుభిక్షం



విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

పాలమూరు: సీఎం కేసీఆర్ ప్రజా నాయకుడని, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశ వ్యాప్తంగా అమలు కావాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండ అనాథ శరణాలయంలో చిన్నారులతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు. అదేవిధంగా పిల్లలకు మంత్రి పండ్లు, దుస్తులు, వాషింగ్ మెషీన్, పుస్తకాలు, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. జిల్లా జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మార్కెట్‌యార్డులో రైతులతో కలిసి మంత్రి కేక్ కట్ చేశారు.

చిన్నచింతకుంట: రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యమని జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

అడ్డాకుల: మండలంలోని కందూర్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు.

మహబూబ్‌నగర్ రూరల్: సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు మన్యంకొండ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అభిషేక, అర్చన చేయించారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలోని అల్ మదీనా కళాశాలలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడంతో పాటు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం వాటర్ కూలర్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అల్‌ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం రైల్వే స్టేషన్ ఏరియాలోని మజీద్ ఎదుట సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు బస్టాండ్ వద్ద కేక్ కట్ చేశారు.

రాజాపూర్: డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు.

నవాబుపేట: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.


జడ్చర్ల: స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో నాయకులు కేక్ కట్ చేశారు.

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.


బాలానగర్: మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా వైస్ ఎంపీపీ వెంకటచారి, గిరిజన రాష్ట్ర నాయకుడు లక్ష్మణ్ నాయక్ కేక్ కట్ చేశారు.

భూత్పూర్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట వైద్య సిబ్బంది మొక్కలు నాటారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు.



చిన్నచింతకుంటలో కేక్ కట్‌చేస్తున్న జెడ్పీచైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి



కందూర్‌లో కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

స్వయం పరిపాలన దినోత్సవం



జిల్లా కేంద్రంలో వెంకటేశ్వరకాలనీ పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



డోకూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరకాలనీ యూపీఎస్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. తోటి విద్యార్థులకు తరగతులు బోధించారు. ప్రతిభకబర్చిన వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

దేవరకద్ర: మండలంలోని డోకూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం ఘనంగా స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కలెక్టర్‌గా శైలజ, జాయింట్ కలెక్టర్‌గా పుష్పలత, డీఈఓగా సంతోష్, ఎంఈఓగా ప్రవీణ్‌కుమార్, హెచ్ఎంగా లావణ్య, పలువురు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

దేవరకద్ర రూరల్: కౌకుంట్ల, లక్ష్మీపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.

అడ్డాకుల: స్థానిక జెడ్పీ హైస్కూల్, మూసాపేట మండలంలోని నందిపేట పాఠశాలల్లో శుక్రవారం స్వయం పాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఆర్డీగా శిరీష, డీఈఓగా రహిమాన్, ఎంఈఓగా మాధవి, హెచ్ఎంగా తులసి, నందిపేటలో డీఈఓగా అనురాధ, ఎంఈఓగా లత వ్యవహరించారు.

భూత్పూర్: మండలంలోని మద్దిగట్లలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. డీఈఓగా సిద్దార్థ, ఎంఈఓగా నరహరి, నోడల్ ఆఫీసర్‌గా గాయత్రి వ్యవహరించారు.

మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. డీఈఓగా గౌతమి, ఎంఈఓగా శివప్రసాద్, హెచ్ఎంగా అర్చన వ్యవహరించారు.

కేంద్ర నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి

పాలమూరు: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి అన్నారు. ప్రజా గోస-బీజేపీ భరోసా యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రాజేంద్రనగర్ శివాజీ విగ్రహం వద్ద కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వీరబ్రహ్మచారి మాట్లాడుతూ కేంద్రం నిధులతో రాష్ట్రంలో జాతీయ రహదారులు, వైకుంఠ ధామాలు, రైతువేదికలు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎస్‌పీ వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, జయశ్రీ, అంజయ్య, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై సీఐటీయూ సర్వే

మహబూబ్‌నగర్ న్యూటౌన్: పొట్టకూటి కోసం వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి ఇటుక బట్టీల్లో పనిచేస్తున్న కార్మికులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ అన్నారు. మహబూబ్‌నగర్ పట్టణ శివారు ప్రాంతాలైన బొక్కలోనిపల్లి, ధర్మాపూర్, పిల్లలమర్రి, బోయపల్లి ప్రాంతాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై శుక్రవారం సర్వే నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాజ్‌కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఉపాధ్యాయుల హక్కు అయిన సీపీఎస్ విధానాన్ని రద్దు కోసం పీఆర్‌టీయూ టీఎస్ కృషి చేస్తుందని సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని పోలీస్‌లైన్, గాంధీరోడ్, మోడల్‌బేసిక్, రాంనగర్ స్కూళ్లతో పాటు పలు స్కూళ్లలో ఆయన ప్రచారం నిర్వహించారు.

బాలానగర్: పీఆర్‌టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్న కేశవరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బాగాంధీ పాఠశాల, ఏకలవ్య గురుకుల పాఠశాల, కళాశాలలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్, మండల అధ్యక్షుడు దివాకర్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు అండ

దేవరకద్ర: సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు అండగా నిలుస్తాయని ఎంపీపీ రమాదేవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నర్సింహారెడ్డిలు తెలిపారు. శుక్రవారం దేవరకద్ర పాత మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): ఇటీవల మృతిచెందిన జిల్లా కేంద్రానికి చెందిన శ్రీహరి కుటుంబ సభ్యులకు పాలమూరు అభివృద్ధి ఫోరం నాయకులు పరామర్శించి బాధిత కుటుంబాన్ని ఫోరం అధ్యక్షుడు మున్నూర్‌రవి ఆర్థికసాయం అందజేశారు. అంతకుముందు సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఫోరం ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మైత్రి యాదయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

20 నుంచి పాదయాత్ర

మహబూబ్‌నగర్ న్యూటౌన్: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 నుంచి దేవరకద్ర నియోజకవర్గం నుంచి పాదయాత్ర ప్రారంభిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, వెంకటేశ్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికులందరి పేర్లు ఆన్‌లైన్లో నమోదు చేయాలని, చిన్న పంచాయతీలకు ప్రత్యేక గ్రాంట్‌ను విడుదల చేయాలన్నారు.

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

బహిరంగ ప్రకటన

Sd/- K. CHANDRA MOULI
Panel Advocate & Legal Advisor
Mahabubnagar, Cell : 9440330760

Andhra Pradesh State Financial Corporation
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
MAHABOOBNAGAR BRANCH Vijayavardana Towers, Opp: Maruthi Showroom, Mettugadda, Mahaboobnagar – 509 002
Phone: 9949358509 - Email-apsfc.mbnr@gmail.com

PUBLIC NOTICE

This is to inform to the Public at large that our Corporation has sanction a Term Loan of **Rs.1500.00 Lakhs to M/S. SIFT QUARTZ PVT LTD.,** situated at in Sy.No's 1063/A1/1, 1063AA/1, 1059AA/1/2/1 and 1059AA/2/2 at Udityal (V), Balanagar (M), Mahabubnagar District., Rep.by It's Managing Director Sri Mohammed Naseer Ahmed, covered in Sy.No's. 1063/A1/1, 1063AA/1, 1059AA/1/2/1 and 1059AA/2/2 Udityal (V), Balanagar (M), Mahabubnagar District, under "General Loan Scheme". The following properties is propose to offer as Primary/Collateral Security for the above Term Loan:

PRIMARY SECURITY PROPERTY:

Bit A:- Freehold interest in total Land admeasuring **Ac.4-11 Gts.,** covered by in Sy.Nos.1063/A1/1, situated at Udityal (V), Balanagar (M), Mahabubnagar District and bounded by **North:** Land in Sy.No.1063, **South:** Land in Sy.No. 1059, **East:** Land in Sy.No. 1067, 1059 of Sift Quartz Pvt Ltd, and **West:** Land in Sy.No.1050, and acquired through Regd. Sale Deed No. **2639/2021, dt: 23.09.2021** from Sri Gajji Parvathaiah Rep. By it's Sri Nandyala Suresh Babu duly registered at Tahsildar & Joint-SRO Balanagar, Mahabubnagar District.

Bit B:- Freehold interest in total Land admeasuring **Ac.3-00 Gts.,** covered by in Sy.No. 1063AA/1, situated at Udityal (V), Balanagar (M), Mahabubnagar District and bounded by **North:** Land in Sy No. 1064,1065 of Sridhar Goud, **South:** Land in Sy No 1060 of Sift Quartz Pvt Ltd, **East:** Land in Sy.No. 1059 of Sift Quartz Pvt Ltd, others and **West:** Land in Sy.No. 1060, and acquired through Regd. Sale Deed No. **2640/20021, dt: 23.09.2021** from Sri Gajji Sathaiah Goud Rep. by it's Sri Mangalarapu Madhu duly registered at Tahsildar & Joint-SRO Balanagar, Mahabubnagar District.

Bit C:- Freehold interest in total Land admeasuring **Ac.0-20.50 Gts.,** covered by in Sy.Nos. 1059AA/1/2/1 (Ac.0-16.50) and Sy.No. 1059AA/2/2, (Ac.0-04 Gts.) situated at Udityal (V), Balanagar (M), Mahabubnagar District and bounded by **North:** Sy.No.1059 Land of Dasari Sharadha, **South:** Sy. No.1059 Land of Golla Yerra Mallaiah and Sridhar Goud. **East:** Village Road, and **West:** Sy.No. 1063 Land of M Madhu and N Suresh, and acquired through Regd. Sale Deed No. **2837/20021, dt: 23.09.2021** from Sri Mangalarapu Madhu duly registered at Tahsildar & Joint-SRO Balanagar, Mahabubnagar District.

The company is offering the said property towards the Primary /collateral Security to Andhra Pradesh State Financial Corporation for the loan sanctioned to **M/S. SIFT QUARTZ PVT LTD.,** Rep.by it's Managing Director Sri Mohammed Naseer Ahmed, covered in Sy.No's. 1063/A1/1, 1063AA/1, 1059AA/1/2/1 and 1059AA/2/2, situated at Udityal (V), Balanagar (M), Mahabubnagar District, and the company has deposited the Original title deeds along with link documents to the Corporation and is creating Equitable Mortgage in favour of Andhra Pradesh State Financial Corporation by way of Memorandum of Deposit of title deeds.

Therefore, the general public are hereby informed not to enter into any contract or any sort of agreement with the above individual in respect of above properties. If any person/ Financial Institution/Bank have any objections of whatsoever for the proposed equitable mortgage, please inform the Undersigned in writing with documentary proof in support of your contentions within One Week from today, otherwise Corporation will proceed with equitable mortgage of the properties and thereafter no objection shall be entertained to whatsoever manner after the above stipulated time.

Place: Mahaboobnagar
Date :17.02.2023

Sd/- SENIOR BRANCH MANAGER
A.P. State Financial Corporation
Vijayavardana Towers,Opp: Maruthishoroom, Mettugadda, Mahaboobnagar - 509 002,
Cell No. 9949358509

H.O: 5-9-194, Post Box No.165, Chirag Ali Lane, HYDERABAD - 500 001 (A.P.)
Ph. 040 - 23201398, 23201846, 23202547, 23202550 - 53 Fax:(040)-23202972